24-10-1971 నుండి 30-10-1971 వరకు

రచన:- ప్రొఫెసర్ మూర్తి ఎం. ఏ. మేనేజింగ్ డైరెక్టర్, ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ (రిజిస్టర్డ్) చిక్కడపల్లి మెయిన్‌రోడ్, హైదరాబాద్ -20

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 ఏప్రిల్ 15 నుండి మే 14 వరకు)

మీ ఆర్థికస్థితి సర్వసాధారణంగా మీకు సంతృప్తినీయ గలదిగానే ఉంటుందని చెప్పవచ్చు. ఈ వారమంతా మీ చేతికి ఏదో రీతిగా డబ్బు అందుతూనే ఉంటుంది.

మీ కుటుంబ వాతావరణం కూడా ఈ వారంలో మీకు మనశ్శాంతినీ, ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది.

మీరీ వారంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి. మీ మిత్రుల సహాయం మీకు లభిస్తుంది.

వృషభం

(కృత్తిక, 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2, మే 15 నుండి జూన్ 14 వరకు)

మీ కుటుంబ వాతావరణం మీకీవారంలో మనశ్శాంతినీ ఉత్సాహాన్నీందజేయగలదిగానే ఉంటుంది కాని ఈ వారపు ప్రథమార్ధంలో మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం.

మీరీ వారపు ద్వితీయార్ధంలో తలపెట్టుకున్న కార్యక్రమాలు చాలా భాగం విజయవంతమే కాగల్గుతాయి. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారం మీకు లభిస్తుంది.

మీ ఆర్థికస్థితిగూర్చి మీరీ వారంలో ఏ మాత్రమూ చింతించవలసిన పనిలేదు. ఈ వారపు ద్వితీయార్ధంలో మీకు మంచి ధనలాభం కలుగుతుంది.

మిథునం

(మృగశిర 3,4, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 జూన్ 15 నుండి జూలై 14 వరకు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ప్రథమార్ధంలోనే ముగించ యత్నించటం అవసరం. మిగిలిన దినాలు అంతగా అనుకూలించవు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది. ఖర్చులు అధికంగా ఉంటాయి.

మీ కుటుంబ వాతావరణం సర్వసాధారణంగా మీకు మనశ్శాంతి నీయగలదిగానే ఉంటుంది.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష, జూలై 15 నుండి ఆగస్టు 14 వరకు)

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తి నీయగలదిగానే ఉంటుంది. ఈ వారపు ప్రథమార్ధంలో మీ చేతికి అధికమైన మొత్తాలలో డబ్బు అందుతుంది. కాని ఖర్చులు అధికంగా ఉండటంవల్ల మీరేమాత్రమూ నిలువ చేసుకొనలేక పోవచ్చు.

మీ కుటుంబవాతావరణం మీకీ వారంలో ఉత్సాహాన్ని తప్పక అందజేస్తుంది. ఈ వారపు ప్రథమార్ధంలో మీరేదగ్గరి ప్రదేశానికైనా విహార యాత్రగా - వెళ్లే సూచనలున్నాయి.

మీరీవారపు ప్రథమార్ధంలో తలపెట్టుకున్న కొన్ని కార్యక్రమాలు విజయవంతం కాగలవు కాని శ్రమించి పని చేయటం తప్పనిసరి అవుతుంది.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1; ఆగస్టు 15 నుండి సెప్టెంబరు 14 వరకు)

మీ కుటుంబ వాతావరణం ఈ వారమంతా మీకు మనశ్శాంతినీ ఉత్సాహాన్నీ అందజేయగలదిగానే ఉంటుంది. మీ గృహానికి ఈ వార మధ్యంలో అతిథులు విచ్చేస్తారు.

మీరీ వారపు ద్వితీయార్ధంలో తలపెట్టిన కార్యక్రమాలు చాలా భాగం విజయవంతం కాగలవు. ఉన్నత స్థాయిగల మీ మిత్రుల సహకారం లభిస్తుంది.

మీ ఆర్థికస్థితి కూడా ఇదివరలో కంటె తప్పక మెరుగు అవుతుందని చెప్పవచ్చు.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2; సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 14 వరకు)

మీరీ వారంలో ఏ ముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈ వారపు ద్వితీయార్ధంలో నిర్వహించ ప్రయత్నించటం మంచిది. ప్రథమార్ధం మీ కంతగా అనుకూలించక పోవచ్చు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సామాన్యమైన తృప్తిని మాత్రమే అందజేయగల్గుతుంది.

మీనం

(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి; మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు)

మీరీవారంలో ఏముఖ్య కార్యక్రమాలు తలపెట్టుకున్నా వాటిని ఈవారపు ప్రథమార్ధంలోనే ముగించివెయ యత్నించటం మంచిది. ద్వితీయార్ధం మీకంతగా అనుకూలం కాకపోవచ్చు.

మీ ఆర్థికస్థితి ఈ వారంలో మీకు సంతృప్తినీయగలదిగానే ఉంటుంది కాని ద్వితీయార్ధంలో ఖర్చులు చాలా ఎక్కువగా ఉంటాయి

మీ కుటుంబ వాతావరణం ఈవారంలో మీకు మనశ్శాంతినీయగల్గుతుందనే చెప్పవచ్చు. కాని ద్వితీయార్ధంలో మీ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్త అవసరం

మీ ప్రశ్నకు జవాబు

1 కె. నారాయణస్వామి, రాయ్‌గిరి: -

మిమ్మల్ని మీమామగారు నూటి పోటి మాటలనటానికి కారణం మీతల్లిదండ్రులిద్దరూ మరణించటం మాత్రం కాదని మీరుగ్రహించాలి. ఎల్లప్పుడూ ఉత్సాహవంతుడుగా ఉండే వ్యక్తిని బంధువర్గమేకాని, ముక్కుమొగం తెలియని పరాయివారైనాగాని తప్పక ఆదరిస్తారు మీలో ముఖ్యంగా కనపడుతున్నది నిరుత్సాహం దాన్ని వెంటనే మీరు వదిలివెయ్యాలి. అంటే ఏంచేయాలి అని మీరు ప్రశ్నించవచ్చు. దీనికి ఒకే ఒక ముఖ్యసూత్రం: ఇదివరలో మనకేదో నష్టం కలిగిందనిగాని, ముందుముందు ఏదో నష్టం, కష్టం, కలుగుతాయనిగాని ఏ మాత్రమూ ఆలోచించకుండా ఏరోజుకారోజు ఏ క్షణాని కాక్షణం ఏ కొంతయినా డబ్బు సంపాదించే ప్రయత్నాలు చేయాలి. కష్టపడి పని చేసేవాడికి, తెలివిగా వ్యవహరించే వాడికి, ఏ పనిలోనైనా ధనలాభం కలుగుతూనే ఉంటుంది. మీ కీ విషయంలో తగు విశ్వాసం కల్గటానికి, మీ లో ఆత్మస్థైర్యం ఏర్పడటానికి కొన్నాళ్ళపాటు మీరు రోజూ తెల్లవారక పూర్వమే నిద్రలేవటమూ, లేచిన వెంటనే మీఇష్టదైవానికి నమస్కరించి కాలకృత్యాలు తీర్చుకుని ఊరి బయటి వరకూ నడచి వెళ్లి వెంటనే తిరిగి రావటమూ చేయటం అవసరం. ఈ సూచన పాటించి దీనివల్ల ఒక మూడు నెలలలోగా, లేక ఒకే నెలరోజులలోనా మీకునత్వలితాలు కలిగాయో లేదో మీరు పరీక్షించుకొని అవసరమైతే మరల ఉత్తరంద్వారా తెలియ జేయండి.

2. రామమోహనరెడ్డి :-

విద్యావ్యాసంగం సరిగా సాగకపోవడంవల్ల మీలో నిరాశ ఆవరించినట్లు తోస్తున్నది. మీకు 65 సంవత్సరాలవైగా ఆయుర్దాయంఉంది. వ్యాపార రంగంలో మంచి అభివృద్ధిని సాధించి ధన సంపాదన చేసే సూచనలూ ఉన్నాయి.

వర్తమాన ప్రణాళిక ప్రగతి సమీక్ష

1970-71 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక పథకాలకు నిర్దేశించిన పెట్టుబడిలో రాష్ట్రంలోని ఆర్థికాభివృద్ధికి ఉద్దేశింపబడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై 1971 మార్చి ఆఖరివరకు 97 శాతం ఖర్చు చేయడం జరిగింది 1970-71 ప్రణాళిక పెట్టుబడులుగా 86.68 కోట్లు నిర్దేశించబడింది ప్రాంతాలవారీగా కోస్తా ఆంధ్రకు 35.35 కోట్లు, రాయలసీమకు రు. 17.62 కోట్ల తెలంగాణాకు 33.71 కోట్లు కేటాయించబడగా, ఈ ప్రాంతాలలో కోస్తా ఆంధ్రలో 96.5 శాతం, రాయలసీమలో 89.6శాతం తెలంగాణాలో 101.4 శాతం ఖర్చు చేయబడింది

వ్యవసాయ ఉత్పత్తి

1970-71 సంవత్సరంలో యీ పద్దుక్రింద రు. 121.71 కేటాయించారు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువచేయడానికి నిర్దేశించిన వివిధ కార్యక్రమాలకు యీ మొత్తాన్ని ఖర్చు చేశారు అధిక దిగుబడి రకాల కార్యక్రమం క్రింద రాష్ట్రం 1970-71సంవత్సరంలో 20.28లక్షల ఎకరాలను లక్ష్యంగా నిర్ణయించబడగా 16.4లక్షల ఎకరాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించడం జరిగింది. అధిక దిగుబడి రకాల వంగడాలను పంపిణీ చేయడానికి తీవ్రంగా కృషిజరిగింది. దాని ఫలితంగా 22.761 టన్నుల మేలురకం విత్తనాలను రైతులకు పంపిణీచేయడం జరిగింది. మేలురకం విత్తనాల పంపిణీ లక్ష్యానికి మించి నూరు టన్నులు అధికంగా జరిగింది

చిన్న తరహా నీటిపారుదల

చిన్న తరహా నీటిపారుదల క్రింద రాష్ట్రంలో 17,092 లక్షల ఎకరాల విస్తీర్ణానికి నీటి పారుదల సౌకర్యం కల్పించారు. భూగర్భజలాలను వినియోగించుకొనే దృష్టితో 1970-71సంవత్సరంలో 3.048 గొట్టపు బావులను త్రవ్వారు. దీనిద్వారా అదనంగా 9,144 ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం కలించారు. 1970-71 సంవత్సరంలో 16,000 మామూలు సేద్యపు బావులను త్రవ్వాలని నిర్దేశించబడగా, లక్ష్యాన్ని మించి 17,145 బావులను త్రవ్వడం జరిగింది 51,435 ఎకరాల భూమికి సేద్యపు నీటి సౌకర్యం జరిగింది. రాష్ట్రంలో యిదే కాలంలో 5,000 ఆయిల్ యింజన్లను ఏర్పాటు చేయాలని ఉద్దేశించబడగా 8,504 ఆయిల్ ఇంజన్లను ఏర్పాటుచేశారు. వాటికి తోడు రాష్ట్రంలోని వివిధ గ్రామాలలో 4,058 విద్యుచ్ఛక్తి మోటారు పంపు సెట్లను నెలకొల్పారు.

ఆయకట్టు అభివృద్ధి

ఈ పద్దు క్రింద వివిధ ప్రాజక్టు ప్రాంతాలలో ఆయకట్టుఅభివృద్ధికై 178.58 లక్షలు కేటాయించారు లక్ష్యానికి మించి ఖర్చు చేయడం జరిగింది నాగార్జునసాగరు ప్రాజెక్టు ప్రాంతంలో కుడికాలువ క్రింద వున్న 11.74 లక్షల ఎకరాలు, ఎడమ కాలువక్రింద 8 87 లక్షల ఎకరాలలో లోకలైజుచేశారు. పోచంపాడు ప్రాజెక్టు క్రింద 26,500 ఎకరాలకు ఆయకట్టులకు సంబంధించిన కాలువలత్రవ్వకం పని పూర్తిఅయింది.

పాలసరఫరా

రాష్ట్రంలో 1970-71 సంవత్సరంలో పాడిక్షేత్రాలు పాలసరఫరా పథకాల అమలుకు 59 లక్షలు కేటాయించారు. రామభద్రాపురంలోని పాలశీతల కేంద్రం పని ప్రారంభించింది. శ్రీకాకుళం కేంద్ర నిర్మాణాన్ని చేపట్టారు. శ్రీకాకుళం కేంద్రానికి సంబంధించిన బల్క్‌కూలర్లను కొనుగోలు చేయడం జరిగింది. విజయవాడలోవున్న పాలపొడి ప్రాజెక్టులోని బొగ్గుతో నడిచే బాయిలర్లను ఒక లక్షరూపాయల ఖర్చుతో నూనెతో నడిచే బాయిలర్లుగా నిర్మించడానికి ప్రతిపాదించారు. ఈ ఫ్యాక్టరీలో 1.50 లక్షల ఖర్చుతో పిల్లల ఆహారం తయారి యూనిట్‌ను నెలకొల్పడానికి ప్రతిపాదించారు.

1970-71 లో పాలవెళ్ళువకార్యక్రమం క్రింద విజయవాడతోపాటు గుంటూరు, మచిలీపట్టణం, ఏలూరు, తెనాలివంటి ఇతర పట్టణాలలో స్థానిక అవసరాలను అదుకొన్న తరువాత విజయవాడ నుండి మద్రాసుకు పాల సరఫరా చేయడం ప్రారంభించారు.

కర్నూలులో పాడి క్షేత్రాన్ని ఏర్పాటుకు సంబంధించి స్థలం ఎంపిక పూర్తి చేశారు. సివిల్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. కొన్ని యంత్రపరికరాలు కూడ కొనుగోలు చేయడం జరిగింది, అనంతపురంలోని పాలశీతల కేంద్రానికి సంబంధించిన బల్క్‌కూలర్ కొనుగోలు చేయబడింది. సివిల్ పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. హైదరాబాదులోని కేంద్ర పాడి క్షేత్రంలో రెండవ బాటలీర్ లైను ఏర్పాటు చేయడం ద్వారాను, బల్ స్టాంట్ ఏర్పాటు చేయడం ద్వారాను దానిని పటిష్ఠం చేయాలని ప్రతిపాదించారు నిజామాబాదులోని పాలశీతల కేంద్రాన్ని అన్ని హంగులతో దాదాపు పూర్తి చేశారు పెదకోలోని పాలశీతల కేంద్రం ఏని

(మిగతా 6వ పేజీలో)

"రేపటి పౌరులు"

క్లాస్‌లో తెలుగు పండిత్ రామారావు కంఠం మృదుమధురంగావినిపిస్తున్నది. ప్రతిచరణం చదివి స్పష్టంగా ప్రతిపదార్థ తాత్పర్యం చెబుతున్నాడు. విద్యార్థులకు "బోర్" కొట్టకుండా మధ్యమధ్య నవ్వుగొలిపే విషయాలను అలా వినురుతున్నాడు. ముందు బెంచీలపైన కూర్చున్న విద్యార్థులు "ఇంటర్వెల్‌తో" వింటున్నారు. కానీ వెనక బెంచీలలో కూర్చున్న వారు ఏవో వెకిలినవ్వులూ, గుస గుసలలో మునిగి తేలుతున్నారు. "అది మామూలే"

కథానిక

అన్న ధోరణిలో రామారావు తనబోధనను కొనసాగిస్తున్నాడు. బెల్ కావడానికి ఇంకా పదిహేను నిమిషాలైం ఉంది. చెప్పే పాఠాన్ని అంతటితో ముగించి- "నోట్స్ వ్రాసుకోండి..." అన్నాడు రామారావు. వెంటనే క్లాసులీడరు కొందరి విద్యార్థులవద్ద "నోట్ బుక్కులను" ప్రోగుచేసి టేబుల్ పై పెట్టాడు.

"ఈరోజుకూడా నోట్సులు తీసుకురాని వారెందరో నిల్చోండి..." క్లాసంతా ఒక సారి పరిశీలనగా చూస్తూ అన్నాడు రామారావు.

క్లాసులో నిశ్శబ్దం ఆవరించింది. రెండు నిముషాలు గడిచాయి. ఎవ్వరూ నిల్చోలేదు. "...అందరూ నోట్సు వ్రాసుకొచ్చినట్లేనా?" మరోసారి ప్రశ్నించాడు.రామారావు ఈసారి వెనకబెంచిలో కూర్చున్న ముగ్గురు విద్యార్థులు లేవడానికి ఇష్టం లేనట్లుగా లేచి నిల్చున్నారు.

"మొదట నిల్చోమన్నప్పుడు ఎందుకు నిల్చోలేదు." ఆ ముగ్గురివైపు ప్రశ్నించాడు

..."మాకు వినపడలేదు...." అన్నాడు చివరలో నిలబడ్డ విద్యార్థి. అసత్యమైన ఆమాటను విని కొందరు విద్యార్థులు గొల్లున నవ్వారు.

"శేఖర్...ఎందుకు అబద్ధాలాడావ్? ఇంత నిశ్శబ్దంగా క్లాసుఉన్నా మీకు వినపడకపోవడమేమిటి...!అయినా... మీమనస్సులు ఇక్కడ ఉంటేగా...వినపడేదీ! అబద్ధాలాడినా అతికినట్లుండాలి." కొంచెం హితబోధ ధోరణిలో అన్నాడు. రామారావు.

ఆ ముగ్గురు ఏమీ మాట్లాడలేదు. తలలు నేలవైపు త్రిప్పారు. మళ్ళీ రామారావు వాళ్ళవైపు చూస్తూ ఇలాఅన్నాడు. "ఆఁ... ఇంతకూ మీరు ఈ రోజుకూడా నోట్సులు వ్రాసుకొని రాకపోవడానికి కారణం? ఈ విషయంలో క్రితంవారం మీరుచెప్పిన విషయాలేమైనా జ్ఞాపకం ఉన్నాయా...?"

సమాధానంలేదు.

"శేఖర్, మోహన్, సుధాకర్— మిమ్మల్నే అడిగేది....గతవారంకూడా నోట్సులు వ్రాసుకొనిరాకుండే, హెడ్మాస్టర్‌గారి దగ్గరకు పంపించినప్పుడు మీరు చెప్పిన మాటలేమైనా జ్ఞాపకం ఉన్నాయా అని అడుగుతున్నాను." కొంచెం గట్టింపు ధోరణిలో ప్రశ్నించాడు రామారావు.

"ఈ రోజు...తప్పక నోట్సులు వ్రాసుకొస్తామని అన్నాము." కొంచెం తలపెకెత్తి అన్నాడు శేఖర్.

"మరి వ్రాసుకొని రాలేదేం? శిక్షేమిటో తెలుసా"

..."తెలుసు గైర్‌హాజరు వెయ్యడం— కేర్‌లెస్‌గా అన్నాడు. సుధాకర్.

"మరి తెలిసికూడా నోట్సు వ్రాయకపోవడానికి కారణం? రేపోమాపో డి.ఇ.ఒ గారొస్తున్నారు సంవత్సరం పరీక్షలుఇంకా

గంగాపురం వెంకట్‌రెడ్డి

రెండు నెలల్లేవు...మీ ముగ్గురివల్ల ఈ క్లాసుకే చెడ్డపేరొచ్చేట్లుంది—మీరింత వరకుకూడా నోట్సు వ్రాయకపోవడం మీకు చదువుపైఉన్న ఆసక్తిని తెలియ చేస్తున్నది....అయినా మీతో వాదించి లాభంలేదు....మీరు నోట్సు వ్రాసుకొని రానంతవరకు ఇకనుండి గైరాజరు వేస్తా" అంటూ అటెండెన్స్ రిజిస్టర్‌లోని పేజీలు తిప్పసాగాడు రామారావు.

"గైరాజరు వెయ్యడం ఎందుకుసార్ ఫేలైతే మేమేనష్టపడతాం..." నిర్లక్ష్యంగా మోహన్, సుధాకర్ చెరోమాట అన్నారు:

"ఫేలయితే మీకేకాదునష్టం ... ఆ అప్రతిష్ఠ స్కూల్ మొత్తానికి వస్తుంది. ఉపాధ్యాయుల బాధ్యతపైనకూడా దాని ప్రభావం పడుతుందన్న విషయాన్ని మీరు మర్చిపోకూడదు. అయినా, ఫేలయితే మేమే నష్టపడతాం...ఏమిటామాటలు... క్లాసులో మాట్లాడే విధానం ఇదేనా? ఇప్పుడే ఇలా మాట్లాడితే, ఇకముందు మీరు ఎలా మైక్రోఫోన్ లేకుండా అన్నాడు రామారావు.

["....."

"తెలియకచేసిన తప్పును క్షమించవచ్చును. కానీ మీరు తెలిసికూడా నోట్సు వ్రాయటలో శ్రద్ధ కనబరచటంలేదు. అందువల్ల ఈనాటినుండి నోట్సులులేనంత వరకు 'అటెండెంట్' క్రింద మార్చివేస్తా" అంటూ పెన్‌తో హాజరును గైరాజరుగా మార్చివేయ సాగాడు రామారావు.

క్లాసుకు వచ్చిన తరువాతకూడా ఎలా గైరాజరు వేస్తారు చెప్పటం మీవంతు... అనుసరించవలసిన బాధ్యతమాది....ఫలితాలను మేమే అనుభవిస్తాము. మీరు మాత్రం గైరాజరు వెయ్యడానికి ఎంత మాత్రం వీల్లేదు .....

ఎలా వేస్తారో మేమూ చూస్తాము" ముగ్గురు తలోమాట అంటూ పుస్తకాలను చేతబట్టుకొని రామారావు వైపు త్వరత్వరగా రాసాగారు.

మిగతా విద్యార్థులంతా భయాందోళనలతో చూస్తున్నారు. ఈరోజు ఏదో 'కీడు' జరగబోతుందని కొందరు తమ మనస్సులోనే అనుకోసాగారు.

"మిస్టర్ శేఖర్...మీరిటు రావడానికి వీల్లేదు....ఫస్ట్‌అప్‌అల్...అప్‌యూర్ సీట్ డౌన్..." పెద్దగా అరిచాడు రామారావు. విషమిస్తున్న పరిస్థితిని చూసి తమతమ పుస్తకాలను నర్దుకుంటున్నారు. మిగతా విద్యార్థులు.

"ముందు అటెండెన్స్ మార్చండి.... లేదా..."కోపోద్రేకంతో అన్నాడు శేఖర్. మోహన్, సుధాకర్, శేఖర్‌కు చెరోవైపు నిల్చున్నారు

"యేం...బెదిరిస్తున్నారా...నేను తల్చుకుంటే మీ జీవితాలను నాశనం చేస్తాను. మర్యాదగా వెళ్లి మీ సీట్లలో కూర్చోండి. కోపంగా అన్నాడు రామారావు.

"వేసిన గైరాజరును హాజరుగావేయండి లేదా...రిజిస్టర్ను చింపివేస్తా" నంటూ సుధాకర్ రామారావు చేతిలోనిఅటెండెన్స్ రిజిస్టర్ను లాక్కోబోయాడు. క్లాసంతా గోల ప్రారంభమైంది. విద్యార్థులంతా క్లాసునుండి పరిగెత్తడం ప్రారంభించారు. రామారావు, సుధాకర్ చేతుల్లో రిజిస్టర్ నలిగిపోతున్నది, వెంటనే శేఖర్ రామారావు దగ్గరనుండి రిజిస్టర్ లాక్కొని క్లాసు కిటికీగుండా క్రిందికిదూకి పడిపోయాడు. నేలపైఉన్న మొనదేలిన రాయి శేఖర్ ఎడమకంటిలో గ్రుచ్చుకున్నది. వెంటనే రక్తం కారడం ప్రారంభమైంది. స్పృహ తప్పింది. హెడ్మాస్టర్ వెంటనే పరిగెత్తుకొనివచ్చి శేఖరును ఆసుపత్రికి తీసికెళ్ళాడు. స్కూల్లో పెద్దగందరగోళం ఏర్పడింది. విద్యార్థులంతా క్లాసుల నుండి బయటికి వచ్చేశారు. శేఖర్ కన్నుపోవడానికి రామారావే కారకుడని అందరూ తీర్మానించుకున్నారు. రామారావే శేఖర్ను కిటికీగుండా త్రోసివేశాడని సుధాకర్ మోహన్ బాగా ప్రచారం చేసారు. రామారావు నిజం చెబితే ఎవ్వరూ నమ్మలేదు. ప్రత్యక్షంగా చూసిన విద్యార్థులు సుధాకర్ మోహన్ల భయంవల్ల నిజంచెప్పకుండా తప్పించుకున్నారు. ఎందుకంటే

(మిగతా 6వ పేజీలో)

లీజ్ కు

జిల్లా పరిషత్ ఇండస్ట్రియల్ యూనిట్ షంషాబాద్ హైదరాబాద్‌జిల్లా

మెసాయిక్ టైల్స్ యూనిట్ షంషాబాద్ మరియు

సిమెంట్ స్పిన్‌పైప్స్ యూనిట్, షంషాబాద్

హార్డ్ మిషనరీ, షెడ్స్, బిల్డింగ్స్, క్యూరింగ్ టాంక్స్, బావి మొదలగువాటికి సంప్రదించండి :

సెక్రటరీ, జిల్లాపరిషత్ హైదరాబాద్

సోహాజిగూడ, హైదరాబాద్ 4

ఫోన్ నెం: 35560

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్టేట్‌బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రయినింగ్

ప్రభుత్వసాంకేతికపరీక్షలు:డిశంబర్ 1971

ప్రింటింగ్ గ్రూప్ సబ్జెక్టులు

ప్రకటన

దిగువ తెల్పిన (లోవర్, హయ్యర్) సబ్జెక్టుల ప్రింటింగ్ గ్రూప్‌లో ప్రభుత్వ సాంకేతిక పరీక్షలకు ప్రవేశమునకు దరఖాస్తులు తీసుకొనే ఆఖరు తేది. 15-11-1971

1. కంపాజిటర్ పని
2. ప్రూఫ్‌రీడర్ పని (ఇంగ్లీషు)
3. ప్రెస్ పని
4. మిషన్ పని
5. ప్రింటర్స్ వేర్‌హౌస్ పని
6. బుక్-బైండింగ్
7. టైప్ కాస్టింగ్
8. స్టెరో టైపింగ్
9. ఎలక్ట్రో టైపింగ్

వ్రాత పరీక్షలు, (1) గవర్నమెంట్ ప్రెస్, కర్నూల్ (2) గవర్నమెంట్ పాలిటెక్నిక్, హైదరాబాద్‌లలో 1971 డిశంబరు నెలలో జరుగును ప్రయోగాత్మక పరీక్షల నిర్వహణ అనువు లేదీలు వ్రాత పరీక్షల సమయాలలో ప్రకటించెదరు ఇతర వివరాలకు అభ్యర్థులు త్వరలో ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించినట్టి ప్రకటనలను చూడవచ్చును.

ఈ కార్యాలయం నుండి పొందవలసిన దరఖాస్తు ఫారాలకు పంపే రిక్విజేషన్ల వెంట ఫారానికి 0-25 పైసల రేటు చొప్పున (దరఖాస్తుఫారాల ఖరీదుకు) స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా ఏదైన ప్రభుత్వ ట్రెజరీ/సబ్-ట్రెజరీలో దిగువ ఎకౌంటు పద్దుకుచెల్లించి చలాన్ జతపరుచవలెను. "XXII ఎడ్యుకేషన్-ఇ-టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ) ఫీజులు-ఇతర రసీదులు ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు-దరఖాస్తు ఫారాలు సరఫరా చెయుటకు ఫీజులు-1971 డిశంబర్"

కార్యదర్శి

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్, హైదరాబాద్.

DIPR: 649

వాయిదాలపై ట్రాన్సిస్టర్

SUPER DELUXE 3బాండ్ లో ఫరల్డ్ పోర్టబుల్ (ట్రాన్సిస్టర్(గ్యారంటీనవ) నెలకు రు.10—వా)) దా దరరు 165/-(వతి (గావ) బిలీ.నష్టదొనికి వంపబడగలదు.

RAJ AGENCY (58) P B No 2168, DELHI 7

150 సంవత్సరాలు

మీ దాంపత్య జీవితం ఆనందమయంగా వున్నదా? లేకపోతే చాలా అనుభవం గల డా॥ మల్లిక్ స్పెషలిస్టును సంప్రదించండి. బలహీనత, నరాల బలహీనతను నిర్మూలించి దైన చికిత్స చేయబడును. 150 సంవత్సరాలుగా చికిత్సనందించి వారి ఇంట సంతోషకరంగా వున్నదని పిలవబడు. అనేకమంది మీరు సంప్రతించి కొద్ది దినములు, అతి శక్తిని, బలాన్ని పొంది మీ దాంపత్య జీవితాన్ని ఎండుకు నివసించుటం చదివారుగదు. చికిత్స గొప్పదిగా అందించుటకు మీదులు యంత్రాలతో చికిత్సచేయబడును పెంచునే గుణమేర్పడును సంప్రదించు వేళలు. ఉదయము 9-00 నుండి 1-00 వరకు. సా॥ 5-00 నుండి 8-00 వరకు ఫోన్ నెంబర్: 51101

వాడరన్ డిస్పెన్సరీ

వెంకటేశ్ టాకీస్ పక్క ఫస్టుఫ్లోర్ నారాయణగూడ చౌరస్తా హైదరాబాద్

JUPITER

JUPITER

ROLLING SHUTTERS

హైదరాబాద్-20 ఫోన్: 72818

సౌత్ సెంట్రల్ రైల్వే

వేలం అమ్మకం ప్రకటన

షాద్‌నగర్ స్టేషనులో దెలివరీ కాకుండావున్న [illegible] ఆదివారం 7-11-71 తేదీ ఉదయం 10-00 గంటలకు బహిరంగ వేలంలో అమ్మబడునని దిగువ తెల్పిన వారు ప్రకటిస్తున్నారు

అమ్మకానికి గల వస్తువులు షాద్‌నగర్ గుడ్స్ ఆఫీసులో వేలం తేదికి రెండు రోజులు ముందుగా ఆఫీసు వేళలో తనిఖీకి లభిస్తాయి

డివిజనల్ సూపరింటెండెంట్ (కమర్షియల్)

సికింద్రాబాద్

టియుబి: 323/71-72

వేలం లేదా మామూలు అమ్మకం

ప్రతి బుధవారం, ఆదివారం

ఉదయం 10.00 నుండి 1 00 గంట వరకు

ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్‌వారు ఇండియాలోని వివిధస్టేషన్ల నుండి బుక్ చేసిన ఎలక్ట్రికల్ గూడ్స్, మిషనరీ భాగాలు మోటారు భాగాలు, సైకిల్ భాగాలు, హార్డ్‌వేర్ సాధారణ వాణిజ్య వస్తువులు. ఇతర చిల్లరవస్తువులు క్లెయిములేనివి దెలివరీ చేయనట్టి కొత్తగావచ్చిన వస్తువులను పైన పేర్కొన్న తేదీల సమయాలలో IV సి 3-788 రాత్‌ఖానా మహబూబ్‌కి మెహందీపట్టి హైదరాబాద్‌లో వేలం లేదా మామూలు అమ్మకం జరుపబడునని తెల్పుచున్నాము వస్తువులను పైన పేర్కొన్న ఆదనులో పనిరోజులో ఉదయం 10-00 నుండి 4-00 గంటల మధ్య తని చేసుకోవచ్చును పాటను అంగీకరించుటకు, నిరాకరించుటకు కంపెనీ వారికి హక్కుగలదు

(GEMENI)

అమృత సంజీవని శుభ వార్త

తీవ్రరోగము, బ్లడ్ షుగర్ మరియు బ్లడ్ ప్రెషర్ వ్యాధుల నివారణకు అమృత సంజీవని రామబాణము.

తీవ్రరోగము మరియు బ్లడ్ ప్రెషర్ 60 దినములకే నిశ్చయము.

దిగి రు 2 చొ॥ 30 దినములకు ఒకేసారి యివ్వబడును

ఉ॥ 9 నుండి 1 గం॥ వరకు. సా॥ 8-30 నుండి 9-30 వరకు

(ఆదివారము సెలవు)

వి పి పి ద్వారా కూడ పంపబడును

అజంత ఆయుర్వేదిక్ ఫార్మా (రిజిస్టర్డ్)

బి. కె. చిన్ని

20-3-412/2, మూసాబావిలి, హైదరాబాద్-2.

(ARTEX)

ఇంకో బిడ్డ కావాలనుకొనే ముందు

ఆలోచించండి



జీవితంలో అడుగుపెడుతున్న బాబుకు అన్ని సదుపాయాలు కలుగజేయండి. బాబుకు మీరు యివ్వదలచుకునే వన్నీ అందేలా చూడండి. కాని, యింతలోకే మరో బిడ్డ కలిగితే అవన్నీ సాధ్యం కాకపోవచ్చు. అలా జరక్కుండా చూడలేరా?

ప్రపంచమంతటా లక్షలాది దంపతులు సరిగ్గా అదే చేస్తున్నారు. అన్ని విధాలా సంసిద్ధులయేవరకు, మరో బిడ్డ కలుగకుండా వాయిదా వేసుకొంటున్నారు. మీరు కూడా నిరోధ్ సహాయంతో వారిపలె చేసుకోవచ్చు. పురుషులు ఎంతో సురక్షితమైన, సుఖపయిన సాధనం—తరతరాలుగా విశ్వాసపాత్రమైనది. అందువల్ల, మీరుకూడా నిరోధ్‌ను వుపయోగించకూడదూ?

అన్నిచోట్ల 15 పైసల స్వల్పధరకే 3 తొడుగులు లభ్యమౌతున్నాయి. ప్రభుత్వ సహాయంద్వారా దీని ధర తక్కువగా వుంచబడింది.

ఇంకో బిడ్డ కావాలనుకొనేవరకూ,

నిరోధ్ వాడండి.

లక్షలాది ప్రజలు కోరుతున్న సురక్షితమైన, సుఖమైన సంతాన నిరోధక తొడుగు.

చిల్లర కొట్లు, కిరాణ దుకాణాలు, మందుల షాపులు, క్లినిక్ కొట్లు— ఈ అన్నిచోట్ల నిరోధ్ అమ్మబడుతుంది.

చిత్రభూమి

చలనచిత్ర పరిశ్రమకు తోడునీడగా ఫిలింజర్నలిజం

"చలనచిత్రపరిశ్రమకు ఫిలింజర్నలిజంకు అసాధారణమైన అవినాభావ సంబంధం వున్నది. పరిశ్రమ ప్రేయస్సే జర్నలిస్టుల లక్ష్యం కావాలి. చలన చిత్రాల ప్రమాణాలు సందేహాస్పదమైన స్థితిలో ఉండా ఈ పరిశ్రమ ఆర్థిక సుస్థిరత కూకటి వేళ్ళతో కదులుతున్న ఈనాటి స్థితిలో ఫిలింజర్నలిజం చేయగలిగినది ఎంతైనా ఉంది. ఫిలిం జర్నలిస్టులు తమ రచనల్లోని ప్రమాణాలు పెంచుకొంటూ, పరిశ్రమ ప్రగతిని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తూ, పరిశ్రమకు తోడునీడగా ఉండగలరని ఆశిస్తున్నాము", అని ప్రముఖనటుడు అక్కినేని నాగేశ్వరరావు, ప్రముఖ చలనచిత్ర వాణిజ్యవేత్త సుందర్‌లాల్ నహతా ఇటీవలనే మదరాసులోని ఉడ్ లాండ్స్ హోటల్లో జరిగిన "తెలుగు సినిమా డైరీ" ఆవిష్కరణోత్సవ సభలో అన్నారు. ఆవిష్కరణోత్సవానికి సుందర్‌లాల్ నహతా అధ్యక్షత వహించారు. అక్కినేని నాగేశ్వరరావు ఈ కొత్తతరహా పుస్తకాన్ని ఆవిష్కరించారు. స్టార్ అండ్ స్టైయిల్ తదితర పత్రికల ప్రాంతీయ విలేఖరి వారాలు ప్రకాశం సంపాదకత్వంలో ఈ డైరీ వెలువడింది. నగరంలోని అన్నిభాషల పత్రికల విలేకరులు, సంపాదకులు, ఫోటోగ్రాఫర్లు ఈ సభకు హాజరయ్యారు.

ప్రారంభంలో వారాలు ప్రకాశం సదస్యులకు స్వాగతంచెపుతూ ఇలాంటి పుస్తకాన్ని ప్రతిఏటా ప్రచురిస్తున్నామని, ఫిలిం పరిశ్రమ ఎంతగానో సహకరిస్తున్నదనీ అన్నారు. "ఫిలిం జర్నలిజంలో నవ్యతను తూచాలన్న లక్ష్యమే ఈపుస్తకప్రచురణలో గల ముఖ్యోద్దేశ్యం అని ప్రకాశంఅన్నారు.

సుందర్‌లాల్ నహాతా ప్రగతి పథంలో ముందంజవేస్తున్న ఈనాటిసంపుటిలో పత్రికల గురుతర బాధ్యతలనుగురించి ప్రస్తావించారు. ఫిలిం జర్నలిజంలోకూడా కొత్తదనం రావాలనిచెపుతూ, అనాడు ఆవిష్కరింపబడిన "సినిమాడైరీ" తాను చూశామనీ, తమకు బాగానచ్చిందనీ, ఇందులో ప్రకాశం కృషి కొట్టవచ్చినట్లు కనిపిస్తోందని తెలుపుతూ, రానున్న సంవత్సరాలలో యీ డైరీఇంకా ఎక్కువ వివరాలతో రాగలదని ఆశించారు.

"డైరీని ఆవిష్కరించిన అక్కినేని నాగేశ్వరరావు, ప్రసంగిస్తూ తాము మొదటినుంచి జర్నలిస్టులకు అతి నన్నిహితుడినని అయినా తాజే ఎక్కువ వివరాలకు గురి అయ్యానని అన్నారు. "సద్విమర్శలను మేము ఎప్పుడూ ఆహ్వానిస్తాను, పరోక్షంగా జేసే విమర్శలను నేను అభిలషించను" అనికూడా అన్నారు.

డైరీగురించి ప్రస్తావిస్తూ, ఈ పుస్తకాన్ని ఎంతో కృషితో, ఎంతో అందంగా ఎంతో కొత్తగా రూపొందించిన ప్రకాశం కృషిని అభినందించారు.

అంతకు క్రితం ప్రసంగించిన సుందర్‌లాల్‌నహతా అక్కినేని ఒక మహా నటుడిగా ఎన్నో చేయవలసి వుందని, మంచి చిత్రాలనే రూపొందించాలని అన్నారు. ఇందుకు శ్రీ అక్కినేని సమాధానంఇస్తూ, చక్రవర్తి చిత్ర తరహాన రెండుచిత్రాలు నిర్మించి ఇంతవరకు తొమ్మిదిలక్షలు పోగొట్టుకున్నామని, ఎటొచ్చీ ఏదయినా ఘనంగా చేయవలసిందీ, చేయగలిగిందీ సుందర్‌లాల్ నహతా గారేనని అన్నారు.

ఈ పుస్తకాన్ని ప్రచురించిన కవితా బుక్ డిస్ట్రిబ్యూటర్స్ తరపున ఆర్.లక్ష్మీనారాయణ అభినందనలు తెలిపారు. అనంతరం విందు జరిగింది.

కొత్త పద్ధతి

బహురంగుల ముఖచిత్రంతో తయారయిన ఈ డైరీకి అక్కినేని తొలిపలుకు వ్రాశారు. తెలుగు, హిందీ తారల చిరునామాలు మాత్రమేగాక, డైరీలో శ్రీయుతులు అక్కినేనిఎన్. టి. రామారావు, జగ్గయ్య, శోభన్‌బాబు, చలం, ఎస్. వి. రంగారావు, నాగభూషణం, హరనాథ్, భానుమతి, జమున, శారద, జయలలిత మొదలైన తారల ఇంటర్వ్యూలు, ప్రముఖ తారలందరి ఫుల్‌సైజు ఛాయాచిత్రాలు, సినిమా పరిశ్రమలో సైలెంట్‌నుంచి నంఘటనల వివరాలు, ప్రపంచంలో వివిధ దేశాల్లో జరిగే ఫిలిం ఫెస్టివల్స్ కబుర్లు, చలనచిత్ర పితామహులు దాదాసాహెబ్ ఫాల్కేతో 1931 లో ఒక మరాఠీ పత్రిక జరిపిన గోష్ఠి ఉన్నాయి. ప్రతిశీర్షికకు, ప్రతిగోష్ఠికి బాపు వేసిన వ్యంగ్యచిత్రాలు ఒక ముఖ్యాకర్షణ యం.చిత్రరంజన్‌గారికి యీ "సినిమాడైరీ" అంకితంగా యిచ్చారు. ప్రతులకు: కవితా బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 16, గోవిందస్ట్రీట్ మద్రాసు-17.

* * *

జోయ్ బంగ్లాదేశ్ వచ్చేనెల విడుదల

ఐ. యస్. జోహార్ నిర్మించిన "జోయ్ బంగ్లాదేశ్" చిత్రం నవంబర్ 5వ తేదీన ఉత్తర దేశంలో విడుదలవుతున్నది. నవంబర్ 19న బొంబాయి తదితర మధ్య రాష్ట్రాలలో విడుదలవుతున్నది. బంగ్లాదేశ్‌నటి కబరీ చౌదరి ముఖ్య భూమిక నిర్వహించిన ఈ చిత్రంలో జోహార్ కొడుకు రాజీవ్, కూతురు అంబికా ముఖ్య పాత్రలను నిర్వహించారు. ఇందీవర్ పాటలు, కల్యాణ్‌జీ, ఆనంద్‌జీ సంగీతంనమకూర్చారు. జోహార్ స్వయంగా దర్శకత్వం వహించారు.

* * *

"ప్రేమనగర్" కథతో తమిళ, హిందీచిత్రాలు

"ప్రేమనగర్" చిత్రం కథతో తమిళ హిందీ భాషలలో చిత్రాల నిర్మాణానికి విజయా, నురేష్ బాబు సన్నాహాలు చేస్తున్నారు. తమిళ చిత్రం షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభమవుతుంది. శివాజీ గణేశన్ ముఖ్య భూమిక నిర్వహిస్తారు. కె. యస్. ప్రకాశరావు దర్శకత్వం వహిస్తారు. రామానాయుడు నిర్మాత హిందీ చిత్రాన్ని నాగిరెడ్డి విజయా ఇంటర్నేషనల్ బేనర్ క్రింద నిర్మిస్తారు. ఏర్పాట్లు ఇంకా పూర్తి కాలేదు.

"చలాకిరాణి కిలాడిరాజు" చిత్రంలో విజయలలిత

'చలాకిరాణి కిలాడిరాజు' ఈ నెలలో విడుదల

ఎం. సి. ఆర్. మూవీస్ వారి "చలాకిరాణి కిలాడిరాజు" పూర్ణవారి ద్వారా ఈ నెల 29వ తేదీన జంటనగరాలలో విడుదలవుతున్నది. కృష్ణ, విజయలలిత, అంజలి, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రాజబాబు, విజయశ్రీ నటించిన ఈ చిత్రానికి విజయ్ దర్శకుడు, సత్యం సంగీత దర్శకుడు.

* * *

"కళ్యాణ మంటపం" శతదినోత్సవం

మధుమూవీస్‌వారి వర్ణచిత్రం "కళ్యాణ మంటపం" శతదినోత్సవం గతవారం మద్రాసులో జరిగినది. సభకు సుప్రసిద్ధ తమిళనటుడు ఎం.జి. రామచంద్రన్ అధ్యక్షత వహించారు. పి. పుల్లయ్య, తాతినేని ప్రకాశరావు, షాహుకారు జానకి, రాజేంద్ర ప్రసాద్, నాగేశ్వరరావు, నాగభూషణం, జగ్గయ్య తదితర ప్రముఖులు హాజరైనారు.

ముఖ్యఅతిథిగా వచ్చిన నాగేశ్వరరావు, నాగభూషణం షాహుకారు జానకి, ఎం. జి. రామచంద్రన్ ప్రసంగాలుకూడాచేశారు. జగ్గయ్య సందేశాలు చదివారు.

శోభన్‌బాబు, కాంచన, అంజలీదేవి, జగయ్య, గుమ్మడి, నాగభూషణం, రమాప్రభ, పండరీబాయి, నిర్మల, సంధ్యారాణి, నంబాకుల రచయిత తొట్టిముంత శివరామకృష్ణ, సంగీతదర్శకుడు ఆదినారాయణరావు, కెమెరా యన్. వెంకటరత్నం, పాటల రచయితలు ఆరుద్ర, దాశరథి, గాయని-సుశీల, దర్శక నిర్మాత వి. మధుసూదనరావు ఈచిత్రం నూరురోజులపాటు ఆడిన విజయవాడ, నెల్లూరు థియేటర్ యజమానులు ట్రాఫీలనుపొందారు.

* * *

కిషోర్‌కుమార్ నైట్ వాయిదా

అనివార్య కారణాలవల్ల "ఆదివారం రాత్రి సాయంకాలం లాల్‌బహదూర్ స్టేడియంలో జరగవలసిన కిషోర్‌కుమార్ నైట్ కార్యక్రమం వాయిదా పడినదని నిర్వాహకులు శనివారంరాత్రి ఒక పత్రికా గోష్ఠిలో ప్రకటించారు" ఈ కార్యక్రమం మళ్లీ నెల రోజులలో జరగుతుందన్నారు.

వేదాంతం రాఘవయ్య కాలధర్మం

సుప్రసిద్ధ సినీ దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈనెల 19వ తేదీ సాయంకాలం మద్రాసు జనరల్ ఆస్పత్రిలో మరణించారు. ఆయన వయస్సు 65 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఎనుమందుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు ఉన్నారు.

రాఘవయ్య నృత్యదర్శకులుగా సినిమా రంగంలో ప్రవేశించి దర్శకత్వ బాధ్యతలు చేపట్టి అనేక విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించారు. చలన చిత్ర నిర్మాణ రంగంలో కూడా ప్రవేశించినప్పటికీ దర్శకుడుగానే స్థిరపడిపోయారు. పౌరాణిక, జానపద చిత్రాలనేకాక, దేవదాసువంటి సాంఘిక చిత్రాలు పెక్కు ఆయన సారథ్యంలో తయారైనవే. ఇటీవలి కాలంలో ఆయన దర్శకత్వంలో నిర్మాణమైన భారీ వర్ణ చిత్రం 'రహస్యం' ఆర్థికంగా దెబ్బతిన్న తర్వాత అంజలీదేవి స్వంత చిత్రాలకు దర్శకత్వం వహించే ఒకటి రెండు అవకాశాలు లభించినప్పటికీ, ఆయన వెనక జరిపినారనే చెప్పాలి. కొంతకాలంగా ఆయన అస్వస్థులుగా ఉన్నారు.

* * *

అశోక్ కుమార్ షష్ట్యబ్ధిపూర్తి

సుప్రసిద్ధ హిందీ నటుడు అశోక్ కుమార్ ఈ నెల 18వ తేదీన బొంబాయిలో తమ షష్టిపూర్తి ఉత్సవం జరుపుకొన్నారు.

అశోక్‌కుమార్ పి.ఎ.గా ఉంటూ నిర్మాతగా మారి "అధికార్" అనే విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన ఎస్. ఎం. సాగర్ ఈ సందర్భంలో ఒక విందు ఏర్పాటు చేశారు. విందుకు నర్గిస్, సునీల్ దత్, నిరూపరాయ్, షహీదారెహమాన్, నిమ్మి, ధర్మేంద్ర, హెలెన్, తనూజ, జాయ్‌ముఖర్జీ, బల్‌రాజ్‌సాహనీ, ప్రదీప్ కుమార్, దేబ్‌ముఖర్జీ, జైరాజ్, కె. ఎన్. సింగ్, చంద్రశేఖర్, జలాల్‌ఆగా, సర్దార్ అక్తర్, కిషోర్‌సాహు, కబరీచౌదరి, బి.ఆర్ భోప్తా, సుబోధ్‌ముఖర్జీ, దేవేంద్రగోయెల్, జె. ఓమ్‌ప్రకాశ్, యష్ భోప్తా, విజయ్ ఆనంద్, ఎ. ఆర్. కార్దార్, అసిత్‌సేన్, యస్. డి. బర్మన్, కె. ఎ. అబ్బాస్, ఇందర్‌రాజ్ ఆనంద్, పృథ్వీరాజ్‌కపూర్, గోపీకృష్ణ, షకీలా బానూభూపాలి తదితరులు ఆయనను అభినందించి పూలమాలలు వేశారు.

ఈ సందర్భంలో అశోక్ సోదరులలో ఒకరైన కిషోర్‌కుమార్ వినోద ప్రదర్శనం జరిగినది.

అశోక్‌కుమార్‌కు ఇద్దరు తమ్ములు ఒక చెల్లెలు ఉన్నారు. శశధర్‌ముఖర్జీ ఆయన బావగారు. అశోక్‌ను సినిమాలలో ప్రవేశపెట్టినది ఆయనే.

* * *

చేరిచేరీలో డబుల్ కేబరె నృత్యప్రవేశం

నిర్మాత కేవల్‌కశ్యప్ తన చిత్రం "చోరీచోరీ" కోసం ఇటీవల ఒక కొత్త తరహా కేబరె నృత్యాన్ని చిత్రీకరించారు బిందు అనే నర్తకితో మొదట ఒక కేబరే నృత్యాన్ని తెలుపు నలుపు ఫిలింపై చిత్రీకరించారు. దానిని ఎడిట్‌చేసి సిద్ధంచేసిన తర్వాత రాజ్‌కమల్ కళామందిరంలో మరో సెట్టువేసి దానిపై ఒక తెర అమర్చి తాలుత చిత్రీకరించిన ఫిల్ముని ఆ తెరపై పడేటట్టు చేసి, ముందు భాగంలో తిరిగి బిందు చేత కేబరె నృత్యంచేయించి తెరపై దృశ్యం, నృత్యదృశ్యం రెండు ఒకే ఫిలిమ్ ప్రేమలోకి వచ్చే విధంగా చిత్రీకరించారు. చిత్రంలో అతిథి నటుడుగా కనిపించే జితేంద్ర ఈ నృత్యాన్ని సమర్పిస్తారు.

* * *

కోడుకు దర్శకత్వంలో తండ్రి గానం

సుప్రసిద్ధ సంగీత దర్శకుడు నవీన్ దేవ్ బర్మన్ తొలిసారిగా మరో సంగీత దర్శకుని దర్శకత్వంలో పాటపాడారు బర్మన్ ఇదివరకు తాను దర్శకత్వం వహించే చిత్రాలలో ఒకటి రెండు పాటలు పాడారు. ఈసారి తన కుమారుని దర్శకత్వంలో శక్తిసామంత చిత్రం "అమర్ ప్రేమ్"కోసం ఈ పాటపాడారు. ఆనంద బక్షీ ఈపాట వ్రాశారు.

వీనపాటి నరసింహమూర్తి బృందం ఇటీవల రవీంద్ర భారతిలో ప్రదర్శించిన కురుక్షేత్రం నాటకంలో రెండవ దృశ్యాలు.

వర్తమాన ప్రణాళిక ప్రగతి సమీక్ష

(4వ పేజీ తరువాయి)

ప్రారంభించింది. భువనగిరిలోని పాలశీతల కేంద్రం 1969-70లో రోజుకు 6000 లీటర్ల పాలను నిర్వహించగా యీ సంవత్సరం 16,000 లీటర్ల పాలను నిర్వహిస్తుంది. హైదరాబాదునగరంలోఅల్వాయి చుట్టుంపాలకు సబ్సిడీ పాలసరఫరా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దిగువ పేర్కొన్న వివిధ పాడిక్షేత్రాలు క్రింది విధంగా పాలసరఫరానునిర్వహిస్తున్నాయి; విజయవాడ 72,460 లీటర్లు, హైద్రాబాదు 60,000 లీటర్లు. పశాఖపట్టణం 6,7000

1970-71లో చిన్నతరహా పరిశ్రమల నిమిత్తం 61 లక్షలు కేటాయించారు. రాష్ట్రంలో 20 సాంప్రదాయకహార్తిశామిక వాటికలు 15 సహాయక హార్తిశామిక వాటికలున్నాయి.

1970-71 లో పైపుల ద్వారా నీటి సరఫరా, మామూలు బావుల ద్వారా నీటి సరఫరా పథకాల క్రింద రు. 156-75 లక్షలు కేటాయించారు. పైపుల ద్వారా నీటి సరఫరా పథకం క్రింద ఆంధ్ర ప్రాంతంలో 25,000 జనాభా గల ఐదు గ్రామాలకు, తెలంగాణా ప్రాంతంలో 84,000 జనాభాగల అరు గ్రామాలకు నీటి సరఫరా జరిగింది. అదే సంవత్సరంలో మామూలు బావుల ద్వారా నీటి సరఫరా క్రింద ఆంధ్ర ప్రాంతంలో 3.10 లక్షల జనాభాగల 620 గ్రామాలలోనుతెలంగాణాప్రాంతంలో 2.65 లక్షల జనాభాగల 530 గ్రామాలలోను, నీటి సరఫరా జరిగింది.

బడుగు పథాల సంక్షేమం

1970-71లో రాష్ట్రంలో పెద్దాలు కులాలు, యితర వెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం రు. 28,30లక్షలుఖర్చుచేశారు. రాష్ట్రంలో 734 మంది విద్యార్థులకు ప్రిమ్యాట్రిక్ స్టైపండ్లు స్కాలర్‌షిప్పులు మంజూరుచేయబడినాయి. ఈ సంవత్సరంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతులవారికి ఉద్దేశించబడిన 29 ప్రభుత్వహాస్టళ్ళనిర్వహణ కొనసాగించబడింది. పెద్దాలు జాతుల సంక్షేమానికి రు. 123.58 లక్షలుఖర్చుచేశారు. రాయలసీమలో 1, తెలంగాణాలో5,ఆశ్రమ పాఠశాలల నిర్మాణకొనసాగించబడింది. 951 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, దుస్తులు సరఫరాచేశారు. ఎరుకల, యానాది, సుగాలీలకు చెందిన 308కుటుంబాలకు ఇండ్లు నిర్మించారు. వాటికితోడు, నాగటి పథకాలను సరఫరాచేశారు.

మత్స్య పరిశ్రమ:

రాష్ట్రంలో 1970-71లో మత్స్యపరిశ్రమాభివృద్ధికార్యక్రమంక్రింద రూ. 40.67 లక్షలు ఖర్చుచేశారు. కోస్తాఆంధ్రప్రాంతంలో 27 పడవలకు యంత్రపరికరాలు అమర్చారు. రాష్ట్రంలో 105లక్షలఫింగర్‌లింగ్స్ పంపిణీచేశారు. రాష్ట్రంలో చెరువు కూటులలో లభించే 78 టన్నుల మేరకు కోస్తా ఆంధ్రలోని, సముద్రతీరంలో 160 టన్నుల చేపలను విక్రయించడం జరిగింది. ఎండురొయ్యలను అమెరికాకు ఎగుమతి చేయడంకూడా జరిగింది.

సహకార శాఖ

1970-71లో సహకార రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించబడింది. రాష్ట్రంలో 1971 మార్చి ఆఖరునాటికి వివిధ సహకార కార్యక్రమాల క్రింద 187.45 లక్షలు ఖర్చుచేశారు. వ్యవసాయ పరపతి సంఘాలలో సభ్యత్వానికి సంబంధించి 1970 మార్చి ఆఖరునాటికి 31.32 లక్షల మంది సభ్యులుగాయున్నారు. 1970 సంవత్సరంలో 66,700 మంది క్రొత్తగా సభ్యులుగా చేరారు. తత్ఫలితంగా 1971 మార్చి ఆఖరునాటికి మొత్తం సభ్యులసంఖ్య 32 లక్షలకు చేరుకొంది వ్యవసాయాభివృద్ధి నిమిత్తం స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాల రూపంలో, సహకార సంఘాల ద్వారా 25 కోట్లు పంపిణీ చేశారు.

1970-71లో ప్రకాశం, ప్రణాళికేతర కార్యక్రమాల క్రింద అదనంగా 950 గ్రామాలు 16కుగ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు. తెలంగాణాలో అదనంగా 425 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశారు.

పరిశ్రమలు

రాష్ట్రంలో 1970-71 సంవత్సరంలో భారీ పరిశ్రమలు, మధ్యతరహా పరిశ్రమల నిమిత్తం 169.19 లక్షలు కేటాయించబడగా యిదే సంవత్సరంలో రు. 118.55 లక్షలు అనగా 70 శాతం మేరకు ఖర్చు చేయడం జరిగింది. రాష్ట్రంలో ఒనిజ సంపద అభివృద్ధి నిమిత్తం విజయవాడ, విశాఖపట్టణం సర్వే పనుల నిమిత్తం ఖనిజ సంపద 2.48 లక్షలు ఖర్చు చేశారు.

రేపటి పౌరులు

(4వ పేజీ తరువాయి)

వాళ్ళు తల్చుకుంటే ఏదైనా చెయ్యగలరు. విద్యార్థుల్లో ఉద్రేకాలు పెరిగాయి. విద్యార్థులంతా రామారావుపై చర్య తీసుకోవాలని అరవడం ప్రారంభించారు. టికర్స్‌స్టాల్స్ రూమ్,పై రాళ్ళు రువ్వడం ప్రారంభించారు. పరిస్థితి నంతా స్కూలు కిటికీలు అద్దాలన్ని ముక్కలు ముక్కలుగా మారాయి.

పది హేను నిమిషాల తరవాత 'పోలీస్ వ్యాన్' స్కూల్ ఆవరణలోకివచ్చిఆగింది. విద్యార్థులంతా చెల్లాచెదురై దూరంగావెళ్ళి ఒకసభ ఏర్పాటు చేసుకొని, రామారావును ఇక్కడినుండి 'ట్రాన్స్‌ఫర్' చేసేంతవరకు నిరవధికంగానమ్మివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు. ఈ సంఘటనను ఊర్లో కొందరు తమ స్వార్థానికి ఉపయోగించు కోవడానికి ప్రయత్నించారు. "రామారావు విద్యార్థిపై జరిపిన అత్యాచారాన్ని" ఖండించారు.

* * *

మరునగా మూడురోజులనుండి విద్యార్థులు స్కూలును బహిష్కరిస్తున్నారు. "రా మా రా వ్...డౌన్...డౌన్..." స్టూడెంట్ యూనియన్ జిందాబాద్"అంటూ వీధులవెంబడి ప్రదర్శనలు ప్రారంభించారు

దక్షు ఎక్కడిసుంది వచ్చిందోకాని గోడలపై నమ్మి కారణాలనుగూర్చిచెప్పే "వాల్‌పోస్టర్లను" అతికించారు. నమ్మిన విరమింప చేయడానికి హెడ్మాస్టర్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి. రామారావుతో "క్షమాపణ" చెప్పించడానికి హెడ్మాస్టర్ విద్యార్థి నాయకులతో చేసిన ప్రయత్నాన్ని వారు తిరస్కరించారు.

నమ్మి విషయం జిల్లాపరిషత్ చైర్మన్ గారికి తెలిసి పరిషత్ 'సెక్రటరీ'ని వెంటనే పంపించారు. ఆరోజు విద్యార్థులఅల్లరి చేయివాడే పోయింది. ఆర్. టి. సి. బస్సులపై రాళ్ళుచువ్వడం ప్రారంభించారు. 144 సెక్షన్ విధించారు. సెక్రెటరీగారికి విద్యార్థులకు జరిగిన చర్చలు విఫలమైనవి. తప్పనిసరిగా ఇక్కడినుండి రామారావును ట్రాన్స్‌ఫర్ చేయాలని విద్యార్థులు పట్టుబట్టారు.

చివరకు విద్యార్థుల కోరికే నెరవేరింది. సెక్రెటరీగారు అక్కడికక్కడే 'ట్రాన్స్‌ఫర్' ఆర్డర్ ప్రసాదించారు. విద్యార్థులంతా సంతృప్తి చెందారు. ఏదోసాధించామనే 'ధీమా' వాళ్ళ ముఖాలలో కనిపిస్తున్నది. కానీ నిజానిజాలు వాళ్ళకు తెలియవు. వాళ్ళంతా ఈ దేశాన్ని ఉద్ధరించే రేపటి పౌరులు.

'ప్రసన్న భారత' కర్త

(3వ పేజీ తరువాయి)

మని దానికె తమ శక్తిని ధార వోసిరి.
స్వదేశీయాభిమాన మన్నది కవింద్రు
లందు మిక్కుటముగా నగపడు చున్నది.
పద్యున కిది మూతము.
"అడిన మాటనిల్చుకొన సంచిత
రాజ్యము వీడి కానకిన
చేడియతో కుమారకుని చేర్చి
కడుంగడుగాని చెంది పూ
బోడిని బుత్రునమ్ముకొని
హెక్కకమాలని బొల్చురాజు లీ
రేడు జగంబులందు జని యించిరె
యిక్కడ గాకయెక్కడన్.
రా.సు. రాట్కువి పద్యు లుపాధ్యాయ పదవిని గౌరవాస్పదము చేసి యున్నారు ఆయన గారి జీవితమున "గురు శిష్య సంబంధము" విదదీయరాని బంధముగ పరిణమించి యుండుటచేతను, లోకమున వాక్సంబంధ లోకమున జ్ఞాన పీఠమున, చదువుల మర్మముల చదువు నవనరమున 'గురువు- శిష్యు'డ వీరిద్దరు ప్రధానులగుట చేతను తమ"ప్రసన్న భారతము"న 'ఉదంకుని'కథతో కారంభట్టిరి. గురువుమహిమను దెనవాడు. గుకార పంచకారమును సూచించునట. గుకారము తన్నిరోధ హేతువుగా పరిణ మించునట. 'అజ్ఞానాంధకారము నరుగఁజేయువాడు 'గురువు.' గురువు కుంచినీడిపునకుఁ బ్రతిరూపము. గురుబల మాతగాఁ బభయరానిది లేదు. అందుచే 'ఉదంకోపాఖ్యానమందు 'గురుబల మొప్పు నేని, బడగూడగరాని యదృష్టమున్నచో' యని ప్రబోధించిరి. విద్యార్థి పకుటాయి మానుడు 'ఉదంకుడు' ప్రథమమున 'పద్యమున' మరొకచో 'గద్యమున' నీ కథను సంస్పృశించినాఁడు. ఈ కథయందు నన్నయగారి రచనా సౌందర్యము, సరళసొబగు, కథకా స్వీకరింపఁబడినది. ఇందు కవి యనుకరణా శిల్పము గోచరించును. కొన్నిచోట్ల పద్యములకు వచనములు, వచనములకు పద్యములు వ్రాయఁబడినవి.

ప్రసన్న భారత మందలి ప్రతికథయు సంక్షిప్తమై, రసోల్బణములై, చిన్నవైనను, పెన్నిధులట్టివై యలరాడు చున్నవని నేనను చుంటిని. ఈ ఉదంకోపాఖ్యానమందలి కవి రచనా విధానము నరయుదము.

వ్యాసుల శ్లోకము:
యథానవనీతం హృదయం
బ్రాహ్మణస్య, వాచిక్షురో
నిశితః తీక్ష్ణధార ద్విదుభయ
మే తద్విపరీతం
క్షత్రియస్య, తదేవ గతే
న శక్యోహం, తీక్ష్ణ
హృదయత్వా, తం శాప
మన్యథాకర్తుం గచ్ఛతాం.

సన్నపాద్యం పద్యము:-
నిందు మనంజనవ్యనీత
సహనము పట్టు దారుణా
ఖండల శస్త్రతుల్యము
జగన్నుత విప్రులయందు నిక్కుమీ
రెందును, రాజులందు విపరీతము
గావున విప్రదోషు నో
పంతతి శాంతుఁడయ్యు నరపాలుడు
శాపము గ్రమ్మరింపగన్.

రా.సు. రాట్కువి:-
"బ్రాహ్మణుని వాక్కువ
జ్రాతి పరుషమయ్యు
మనము నవనీత
సదృశమై యలరు కతన
శాపమీ యంగ ద్రివృంగ
నోపు, నృపుడు
శాపమిడు గాని, త్రివృంగ
నోపఁ డనపు".

నన్నయ "ప్రసన్నుఁడయ్యెడు" నిత్యాదిగా మహిమ నానాదులగు యహికులనాథుల గూర్చి చెప్పిన పద్యములన్నియు నిందు చిన్న చిన్న పద్యముల రూపముఁ దాల్చినవి. అవి రతనము లయితే, యివి ముత్యములు ఉదాహృతి:-

"బహువనపాద పాదా.....అనుదానికి
"పృదుపనోరధి త్రైల నరిత్పురీగ
భీర విశ్వంభరాధారి యగుచు
హరి పర్యంక మగు
నసం తాహ్వయుండు
స్కంత్యపాపతి మాకు ప్రసన్నుఁడగుత.

గంభీరముగ సాగిన నన్నయగారి "సాపద్లోపాఖ్యానము" "కద్రూవినత"లను శీర్షికలో సంగ్రహమైనది. యయాతి చరిత్రమును నిందు నరళముగా, సుందరముగా వ్రాయబడినది. శుక్రాచార్యుఁడిట్లు భారతము నందు వలెనే పద్యపానము చేయరాదని శాసించును. ఈ క్రింది పద్యముఁగనుడు.

"ప్రాణ రక్షణమందు
విప్రార్థ మందు
పెండ్లి కార్యమ్ములందు
గో వితతి యందు
స్త్రీజన త్రాణ మందు
శాస్త్రీయ మగును.

బొంకులాడుట, పేరొందు బొంకరాదు. వరళ సుందరమైన యిది "నన్నయ, పోతన్నలు జన్మిన వచ్చుట లేదా తర్వాత నింకొకటి నరయుదము.

(ఇంకా ఉంది)

స్వరాజ్యం

(5 వపేజీ తరువాయి)

అనుకున్న ధోవతి చెంగును చేతబట్టుకొని గెంతుతూవేదిక దగ్గరకు పరుగెత్తుకొచ్చారు శెట్టిగారు కూడా ఆయన అడుగులో తన మడుగులు వేసారు. చలపతిరావుగారు వేదిక దగ్గర తీవిగా నిలబడి తన గుబురు మీసాం నోమాట త్రిప్పుకొని చెప్పటం ప్రారంభించారు. "మహాశయులారా! మన ఊరి ప్రజల్లారా! నిన్నటి నుండి నేను మీకు ఉపన్యాసం చెప్పాలని- నాఆశయాలు మీకు వివరించాలని ఎంతో ప్రయత్నిస్తున్నాను. నేడు నా ప్రయత్నం ఫలించింది" అంటూ వెనక్కితిరిగిడాక్టర్ రాధను, హరికృష్ణను శాస్త్రిగారిని విచిత్రంగా చూసి తిరిగి సభవైపు మళ్ళి "ఇవాళ రేపు ఎవ్వరినీ నమ్మటానికి వీల్లేదు ఎందుకంటే మన దేశంలో విద్యావంతులుబాలాతక్కువ.అయినప్పటికి దేశంలో నిరుద్యోగ సమస్య కాటి చెట్టులా పెరుగుతూపోతోంది.విద్యావంతులకు ఉద్యోగాలు దొరకడం లేదు వాళ్ళంతా పల్లెటూర్ల మీద పడి అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. కొందరు నిరుద్యోగులు రాజకీయాలలో చేరి పదవులకోసం పొరాడుతున్నారు ఈ మాటవిని హరికృష్ణ మండిపోయాడు. ఏదో అరవబోయాడు. రాధాదేవి "ఓర్పు వహించమని"సంజ్ఞచేసింది. శాస్త్రిగారు భారంగా తలవంచుకొని కూర్చున్నారు.

చలపతిరావు గారు చెప్పుకు పోతునే ఉన్నారు"..."ఇలాంటి వాటినినేను సహించను. నిజాన్ని నిర్భయంగా చెప్పటమే నా జీవితధ్యేయంగా భావించిన నేను ఈ విషయంలో అబద్ధం ఆడలేక పోతున్నాను. ఈ రోజు మీరు నన్నింతగా గౌరవిస్తున్నారంటే దానికి కారణం నా ఈ "సత్యసంధతే"నని మీకు తెలుసు-నాకు తెలుసు" రావుగారు చుట్టూ చూశారు.

"ఇవాళ మనఊళ్ళోపయనులోఉన్న ఒక అమ్మాయి దవాఖానా ఖులాయించటం- అందుకు హరికృష్ణలాంటి యువకుడు సహాయపడటం- శాస్త్రిగారులాంటి కురువృద్ధులు అధ్యక్షత వహించడం -పైకి బాగానే కన్పించినా కాస్త దీర్ఘంగా ఆలోచిస్తే అసలు సంగతి అవగాహన కాకపోదు. ప్రజల్లారా! మీకు కోపధ్రకూడదని ముందే కోరుతున్నాను. నాకు మాత్రం ఈ ఊళ్ళో 'దవఖానా' ఉండాలని లేదా? మన ప్రజలు బాగుపడాలని లేదా? ఉంది. అందుకే ఈ అన్యాయాన్ని సహించలేక పోతున్నాను" గొంతెత్తుక అరిచారు రావుగారు. వెంటనే రాధదేవి కుర్చీలోంచి అడిగింది. "చలపతిరావుగారూ! ఏమిటీ మీరు మాట్లాడుతున్నది? ఈ ఊళ్ళో హాస్పిటల్ నెలకొల్పడం అక్రమమా? మీద ప్రజలకు సేవచేయడం అన్యాయమా? ఏమిటి మీరంటున్నది?" ఆమె గట్టిగా అడిగింది. గ్రామప్రజలంతా ఆశ్చర్యంగా చూస్తున్నారు. "ఔను. అదే... అక్రమము అంటున్నాను. అన్యాయం అంటున్నాను"

"ఎందుకు? ఏ కారణాలను ఆధారంచేసుకొని అమాటు అంటున్నారో చెప్పగలరా?" ఆమె న్యాయస్థానంలో న్యాయవాది ప్రశ్నించినట్లుగా అడిగింది." చెబుతాను. ఆవిషయం నా ఊరి ప్రజలకు చెబుతాను.

"మీరు ఆవేశపడకూడదు"అంటూ రావుగారు ప్రజలవైపు తిరిగారు.

"ప్రజల్లారా! ఈ అమ్మాయి ఊరు పేరూ మీకు తెలవదు. ఎక్కడ పుట్టిందో ఎక్కడ పెరిగిందో ఎవరి కూతురో కూడా మీకుతెలియదు. నిన్నటిదాకా ఈవిదముఖం మీరు చూసి ఎరుగరు. ఇవాళ మన ఊరు వచ్చి— ప్రజలు... దేశసేవ" అంటూ మాట్ల